విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 13 మార్చి 2025

# అనంతలో హోరెత్తిన 'యువత పోరు'

- భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు, వైసీపీ శ్రేణులు
- అనంతపురంలోని జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను వినతిపత్రం అందజేత
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- నిరుద్యోగ యువతకు భృతి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని నేతల డిమాండ్
- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ సాగిన ర్యాలీ







అనంతపురం, మార్చి12 (అనంత ప్రభ)

విద్యార్థి, యువత సమస్యలే అజెండాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన 'యువత పోరు' హోరెత్తింది. ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో యువత కదంతొక్కారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు భృతి అందించాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. దారిపొడుగునా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ యువత ముందుకు సాగింది. కలెక్టరేట్ వద్ద వైసీపీ నేతలు ప్రసంగించాక జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రతి త్రైమాసికానికీ డబ్బులు ఠంచనుగా జమ అయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు 5 త్రైమాసికాలు గడిచిపోయినా బకాయిలు పడిపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు. నిరుపేదల ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నేడు సకాలంలో అందడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి రీయింబర్స్ నిధులు రాకపోవడంతో అప్పులు చేసి తల్లిదండ్రులు కొందరు ఫీజులు కట్టుకుంటున్నారని, చివరకు ఆ అప్పులు తీర్చలేక సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో ఫీజులు కట్టలేని విద్యార్థులను కాలేజీలకు రావొద్దంటూ యాజమాన్యాలు చెబుతున్నాయని, దీంతో పిల్లలు పనులకు వెళ్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా గత ఏడాది జనవరి%-%మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. ఎన్నికలు అయిన తర్వాత జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. అప్పటి నుంచి ఇదే సమస్య ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితి కూడా అంతేనని పేర్కొన్నారు. 2024 జనవరి %-% మార్చి, ఏప్రిల్ %-% జూన్, జూలై %-% సెప్టెంబర్, అక్టోబర్ %-% డిసెంబర్, 2025 జనవరి %-% మార్చి త్రైమాసికాలకు సంబంధించి ఒక్కో త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున రూ.3,500 కోట్లు బకాయి పెట్టారన్నారు. ఇవి కాకుండా వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలని, మొత్తంగా చదువుకుంటున్న విద్యార్థులకు పడ్డ బకాయిలు రూ.4,600 కోట్లు అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సహా వసతి దీవెన పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉన్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ రెండు పథకాలకు ప్రతి ఏటా రూ.3,900 కోట్లు కావాలని, గత ఏడాది ఇచ్చింది సుమారు రూ.700 కోట్లు అయితే ఈ ఏడాది బడ్జెట్లో పెట్టింది రూ.2,600 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. అయితే ఈ పథకాల కోసం కావాల్సింది రూ.7,100 కోట్లు అని తెలిపారు. పిల్లలను చదువులకు దూరం చేసే కూటమి ప్రభుత్వ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా యువతకు ఇచ్చిన హామీలను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో పెట్టారన్నారు. ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలని, కానీ గత ఏడాది పెట్టిన బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. ఈ ఏడాది కూడా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ఇక ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టామని, అందులో 5 కళాశాలల్లో తరగతులు గత ప్రభుత్వంలోనే ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. మిగిలిన వాటిలో తరగతులు ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించడానికి యత్నిస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే కాలేజీలను నడపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని.. ఈ రెండు పథకాలకు సరిపడా నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచి సకాలంలో వాటిని విడుదల చేయాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని, గత ఏడాది బకాయిలతో పాటు చెల్లించాలన్నారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే చర్యలను విరమించుకోవాలని తెలిపారు. యువత పోరుకు ఐక్య విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలరుల, ఇతర ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు

## బాధగుట్ట లక్ష్మీదేవమ్మ కాలనీలో తాగునీటి సమస్యను పట్టించుకోని అధికారులు

- నీటి ఎద్దడి పై ఉన్నత అధికారుల ఆదేశాలు ఉత్తుతవే
- లక్ష్మీదేవిమ్మా కాలనీ, జగన్ కాలనీలో నీటి కరువు
- నీటి ఎదలపై ప్రభుత్వ పాలకుల పై మండిపడ్డ ఏఐకేఎంఎస్
- ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు
- పట్టించుకోని ప్రజా ప్రతి నిధులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు



కూడేరు, మార్చి 12 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ముద్దలాపురం పంచాయతీ లక్ష్మీదేవమ్మ కాలనీ, జగన్ కాలనీలకు త్రాగునీటి ఎద్దడి పై బుధవారం రోజున అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు తాగునీటి సమస్యల పట్ల ప్రభుత్వ పాలకులపై మహిళలు ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు ఉన్నతా ధికారులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రెస్ మీట్ నిర్వహించి మీటింగులు పెట్టి ఎక్కడా నీటి ఎద్దడి రానివ్వకుండా చూసుకోండి అని చెప్పి ఊదరగొడుతూ ఉంటారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను పెడచెవిన పెడుతున్నట్లు సమాచారం, బాధగుట్ట లక్ష్మీదేవిమ్మ కాలనీ ను నిర్మించి దాదాపు పది సంవత్సరాలు అవుతున్న ఎండాకాలం వచ్చిందంటే చాలు తాగడానికి సరిగా నీరు లేక మహిళలు నానా అవస్థలు పడుతూతున్నట్లు మహిళల వాపోయారు. కనీసం ప్రజా ప్రతినిధులు కానీ పంచాయతీ సెక్రెటరీ గాని లేదా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు వాపోయారు. పంచాయతీలో తాగునీటి ఎద్దడి పై అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా పోయిందని ప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని త్రాగు నీటిని తెచ్చుకోవడం కోసం మహిళలు దాదాపు కిలోమీటర్ మేరా తోటల్లో బోర్లు వేసిన చోటుకు పోవాల్సి వస్తుందని అయినా సరిగా త్రాగు నీళ్లు తెచ్చుకోలేకపోతున్నామని మహిళల ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ సెక్రెటరీ గాని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ ఎక్కడో ఒక చోట కూర్చొని రికార్డులు సరిచూసుకోవడమే సమయం సరిపోతుందని పంచాయతీలో త్రాగు నీటి సమస్య పరిస్థితి దేవుడు ఎరుకు...ని గ్రామపంచాయతీ ప్రజలు వాపోయారు. గ్రామపంచాయతీలో ప్రజలకు సేవ చేయాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ పంచాయతీ అధికారులు కానీ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల త్రాగునీటి సమస్య ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ధర్నా కార్యక్రమంలో మహిళలు మా ఊరికి కాలనీకి సరిగా త్రాగునీరు రావడం లేదని చరవాణిలో సంభాషిస్తే అందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగ దివ్య ఇప్పుడే మీ ఊరికి వెళ్లి చూసి వచ్చానని మండల వ్యాప్తంగా అందరికీ ఇదే సమాధానం చెబుతున్నట్లు త్వరలోనే నీటిని సమస్యను పరిష్కరిస్తాం అని సమాధానం చెప్పడం గమనార్హం , తాగునీటి సమస్యను పరిష్కరించలేక పొంతన లేని సమాధానలతో మాట దాటవేస్తున్నట్లు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మరొకవైపు త్రాగునీటి సమస్య మరమ్మతుల కోసం పంచాయతీలో నిద్రలేవంటూ దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని ఎండాకాలం మొదలై నెలరోజులవుతున్న నీటి ఎద్దడి మాత్రం పరిష్కరించలేని స్థితిలోకి వెళ్ళిపోయింది. దాంతో తాగునీటి తిప్పలు తప్పడం లేదు

## ఒత్తిడిని జయిస్తే విజయం మీదే





యాడికి, మార్చి 12 (అనంత ప్రభ)

ఈనెల 17వ తేదీ నుండి యాడికి మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాయాలని పీహెచ్ఆర్సి అనంతపురం జిల్లా సెక్రటరీ గుండా నారాయణస్వామి, జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. పరీక్షల సమయంలో సాధారణంగా విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారని ఇది ఏమాత్రం సరికాదని, ప్రశాంతంగా ఉంటూ ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ఉంటే విజయం సాధించవచ్చని, ఏడాదంతా చదివిన సబ్జెక్టులే అయినందున ఒత్తిడి జయించి సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని, ప్రశ్నాపత్రం ఇచ్చిన తర్వాత ఏమాత్రం టెన్షన్ పడకుండా కొద్దిసేపు ప్రశాంతంగా దానిని చదివి బాగా వచ్చిన వాటిని ముందుగా రాయడం ప్రారంభించాలని, ఈ పరీక్ష రోజుల్లో టీవీ సెల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే మంచిదని తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలన్నారు, పరీక్ష ప్రారంభ సమయానికి ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ముఖ్యంగా గణితం నాకు రాదనే ధోరణి వీడాలని చిన్నపాటి సూత్రాలను గుర్తుకు తెచ్చుకుంటే సులభంగానే జవాబులు రాయవచ్చు అన్నారు, ముఖ్యంగా ఈ పరీక్ష రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇంట్లో ప్రశాంత వాతావరణన్ని కల్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండి మంచి మార్కులు తెచ్చుకోవడానికి కూడా సాధ్యమవుతుందని తెలిపారు. పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రజా మానవ హక్కుల కమిటీ తరఫున ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## గిరిజనుడు... సేవల్లో అభినందనీయుడు బంజారా ఫౌండేషన్ పై ఎస్పీ ప్రశంసల జల్లు




ఉరవకొండ, మార్చి 12 (అనంత ప్రభ)

ఓ చిరుద్యోగి పైగా గిరిజనుడు. వచ్చే మూరెడు జీతంలో ఆశయాలు మాత్రం బారెడున్నాయి. వచ్చే జీవితంలో 30% గిరిజన గ్రామాల్లోని పేద ప్రజలకు వెచ్చిస్తున్నారు. దీంతో ఎస్పీ జగదీష్ అతన్ని ప్రశంసల్లో ముంచేత్తారు.

వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్నీ సేవాసంస్థలు చేస్తున్న సేవలపై ప్రశ%శీ%సిస్తూ, సేవా సంస్థలు ప్రజలల్లో సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలను నివారణపై ప్రత్యక చొరవ చూపాలని అవసరమైంతే పోలీసులు కూడా సేవా సంస్థలతో భాగస్వామ్యంమై మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు

అందులో భాగంగా బంజారా ఫౌండేషన్ చేస్తున్న సేవలపై ప్రశంసల వర్షం కురిపించారు బంజారా ఫౌండేషన్ ఛైర్మన్ కమల్ సింగ్ రాథోడ్ ఓ చిన్న ఉద్యోగం చేస్తూ తనకు వచ్చే జీతంలో 30% ప్రజల సేవల కోసం, మహిళా సాధికారత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, మొక్కల సంరక్షణ, పెంపకంపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మందికి ఆదర్శం నిలుస్తున్నారని అయన సేవలపై కొనిడారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎన్జీఓ సంస్థలు, బంజారా ఫౌండేషన్ సభ్యులు నరేష్ నాయక్,గోవింద్ నాయక్, శ్యామల బాయి తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమాలకు హాజరైన తెలుగుదేశం నాయకులు



శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప అల్లుడు భార్గవ్ మరియు సింగనమల మండల కేంద్రానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు నాగముని తమ్ముడు కుమారుడు బాబు వివాహ కార్యక్రమాలకి సింగనమల నియోజకవర్గ ద్వి సభ్య కమిటీ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్సా నాయుడు సింగనమల నియోజకవర్గ ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి లాయర్ ఈశ్వర్ రెడ్డి బి కేస్ మండల పార్టీ కన్వీనర్ అశోక్ మాజీ మండల పార్టీ కన్వీనర్ చితంబరిదొర మాసుల చంద్రమోహన్ గుర్రం లక్ష్మీనారాయణ లాయర్ నాగేంద్ర సింగనమల హాయికట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ చిక్కాల చంద్రాయుడు సిపిఐ లింగమయ్య.మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి కొయ్యగుర పెద్దన్న తదితరులు వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు



కళ్యాణదుర్గం, మార్చి 12 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఏజీఎం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పాఠశాలలో ఫ్యామిలీ బ్లూ మ్ ప్రోగ్రాం ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ హాజరై విద్యార్థులు తల్లిదండ్రుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రిందట తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం కేటాయిస్తూ సరదాగా సమయం గడిపే వారని ప్రస్తుత నాగరికత రోజులలో పని ఒత్తిడి భారం వలన తల్లిదండ్రులు తమ యొక్క కుటుంబంతో పిల్లలతో ఎక్కువ సమయం గడప లేక పోతున్నారని మరీ ముఖ్యంగా సెల్ఫోన్ వాడకం వల్ల కుటుంబాల మధ్య గడపకపోవడం వల్ల కుటుంబాల మధ్య అనుబంధం తగ్గిపోవడం సమయం కేటాయించకపోవడం బాధాకరమన్నారు తల్లిదండ్రులకు పని ఒత్తిడి భారం ఎంత ఉన్నప్పటికీ కుటుంబానికి సమయం కేటాయించడం పిల్లలతో గడపడం ఎంతో ప్రాముఖ్యమన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ డీన్ తిప్పారెడ్డి ప్రైమరీ ఇన్చార్జి లీలావతి ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ హేమలత డాన్స్ మాస్టర్ రామకృష్ణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## లక్ష్మీ ప్రణతి జన్మదినం సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మార్చి 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు బండారు ఆదినారాయణ బాలనాగమ్మ మనవరాలు లక్ష్మీ ప్రణతి పదవ జన్మదిన శుభ సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. పుల్లా జనార్ధన్ భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె అయిన లక్ష్మీ ప్రణతి జన్మదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ ప్రణతి మేనమామ బండారు చౌడయ్య అతని స్నేహితులు ఆశ్రమంలోని వృద్ధులందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులంతా లక్ష్మీ ప్రణతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## గరుడ వాహనంపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



యాడికి, మార్చి 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గరుడ వాహనముపై భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం వేకువజామున‌నే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన చిన్నరథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. పురాణాల ప్రకారం బ్రహ్మోత్సవాలలో అన్ని సేవల కంటే గరుడసేవకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, గరుడ వాహనంపై స్వామివారిని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం, బుధవారం రాత్రి గరుడ వాహనంపై ఆసీనులైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశాడు

## ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగడానికి త్రాగు నీరు లేని దుస్థితి



శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)

సింగనమల మండలం ఆనందరావు పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో కనీసం విద్యార్థులకు త్రాగునీరు లేని దుస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్ మండిపడ్డారు. పాఠశాలలో %=ూ% ప్లాంట్ ఉన్న అది పని చేయని పరిస్థితిలో ఉన్నది అయినా ఏమాత్రం పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. మాకు సరైన భోజనం, త్రాగునీరు అందించాలని విద్యార్థులు అవస్థలు పడుతున్నా పట్టించుకోని ఉపాధ్యాయ సిబ్బంది. మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి వెంటనే ఆనందరావుపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు త్రాగునీరు సరైన భోజనం కల్పించేలా మండల విద్యాశాఖ అధికారులు స్పందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నాం.

## వివాహానికి హాజరైన శ్రీనివాస్ రెడ్డి వైసిపి నాయకుడు దాసరి వెంకటరమణ



శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రం శ్రీ దుర్గాంజనేయ స్వామి కొండపై జరుగుతున్న వివాహానికి హాజరైన శ్రీనివాస్ రెడ్డి వైసిపి నాయకుడు దాసరి వెంకటరమణ చిన్న జలాలపురం గ్రామానికి చెందిన కుళ్లాయప్ప కుమారుడు భార్గవ్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అలానే వారి వైవాహక జీవితం సుఖ సంతోషాలతో పిల్లాపాపాలతో నిండు నూరేళ్లు ఉండాలని దీవించారు అనంతరం నూతన వధూవరులతో

## రేషన్ కార్డు ఉన్నచోటే జర్నలిస్టులకు ఇళ్ల స్థలంఇచ్చే అంశంపై పరిశీలన

ఉరవకొండ , మార్చి 12 (అనంత ప్రభ)

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో ప్రశ్నలు - జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రశ్నలు అడిగిన కొణతాల, కాలవ శ్రీనివాసులు- కొణతాల, కాలవ శ్రీనివాసుల ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి అనగాని - జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది - రేషన్‌కార్డు ఉన్న చోటే స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం - ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తోంది - ఇళ్ల స్థలాల కేటాయింపుపై కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలు చేస్తోంది - జర్నలిస్టులకు తక్కువ ధరకే స్థలాలు ఇవ్వడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది -ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో కసరత్తు చేస్తున్నాం - గత ప్రభుత్వం జర్నలిస్టులను కూడా మోసం చేసింది - ఇళ్ల పట్టాలు ఇస్తామంటూ గత ప్రభుత్వం మోసం చేసింది - జర్నలిస్టులపై భారం మోపేలా ఇళ్ల పట్టాల జీవోను ఇచ్చింది .

## శ్రీ సంగమేశ్వర స్వామికి విరాళాన్ని అందజేసిన పాటిల్ విజయ భాస్కర్ రెడ్డి



కూడేరు, మార్చి12 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని వెలసినటువంటి శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు మండల కేంద్రానికి చెందిన పాటిల్ ముసల రెడ్డి, పాటిల్ లక్ష్మీ నరసమ్మ, వారి జ్ఞాపకార్థం య-ువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు పాటిల్ విజయ్ భాస్కర్ రెడ్డి, గిరీష్ రెడ్డి బుధవారం రోజున శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవానికి 55116 రూ ల విరాళాన్ని ఆలయ అర్చకులు అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు మహేష్ స్వామి విరాళాన్ని అందజేసిన దాతకు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, ఎడమల ఈశ్వరయ్య, ఎడమల శివరావు, కుమ్మర ఓబులప్ప, అంకే రమేష్, దంపతులకు శాలువాలు కప్పి అభినందించారు. ఏప్రిల్ నెలలో జరుపు శ్రీ సంగమేశ్వర బ్రహ్మోత్సవాలకు సమయం తక్కువ ఉన్నందున విరాళాలు అందజేయదాతలు ఈనెల ఆఖరిలోగా రథ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా మనవి

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన సింగంపల్లి తండావాసులు



ఆత్మకూరు, మార్చి12 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సింగంపల్లి (తాండ) లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మహిళలు (తాండవాసులు) పంట పొలాల్లో వై-యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పని మడమ తిప్పని నాయకుడుగా నాడు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మహిళల సంక్షేమంతో పాటు అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయాన్ని రాష్ట్ర ప్రజలకు అందించి మరువలేని నాయకుడుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని వారన్నారు. నాడు వైయస్ జగన్ రాష్ట్ర మహిళల సంక్షేమం కోసం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ , విదేశీ విద్యా దీవెన, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలతో లక్షల కోట్ల రూ-పాయలను మహిళా సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని. మహిళలకు చేయూతనిస్తూ సామాజిక , ఆర్థిక,రాజకీయ, విద్యా , వైద్య రంగాలలో ప్రాధాన్యతనిస్తూ మహిళల యొక్క జీవన ప్రమాణాలు, మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచి మహిళల కు అండగా నిలవడం జరిగిందని అలాగే రైతుల కోసం వైయస్సార్ రైతు భరోసా, ధరణస్త్రీకరణ నిధి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్సుతో ఈ రాష్ట్రంలో ని రైతుల ను పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగిందని మహిళలు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళలు పంట పొలాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలతో అధికారాన్ని చేపట్టడం జరిగిందని అధికారాన్ని చేపట్టి దాదాపు 8 , 9 నెలలు అవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో అమలుపరచకపోగా సంక్షేమ పథకాలకు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నట్టు కనిపిస్తోందని మహిళలు వ్యాఖ్యానించారు

## గ్రామ వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు తక్షణమే ప్రమోషన్ కల్పించాలి బత్తుల కోదండరామిరెడ్డి




కూడేరు, మార్చి 12 (అనంత ప్రభ)

రాష్ట్రం లో గ్రామ వార్డు సచివాలయం హెల్త్ కార్యదర్శులకు తక్షణమే ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులకు గ్రామ వార్డు సచివాలయం హెల్త్ కార్యదర్శులకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ వార్డు హెల్త్ సచివాలయం కార్యదర్శులకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం 179 జీవో జారీ చేసిందన్నారు. ఆ ప్రకారం అసోసియేషన్ రాష్ట్ర శాఖ గతంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో జీవో నెంబర్ 179 ప్రకారం తక్షణమే ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను గ్రామ వార్డు సచివాలయ హెల్త్ కార్దర్శనకు ప్రమోషన్లు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఉత్తర్వులు ఇచ్చే 6 నెలలు గడుస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇప్పటికి ప్రమోషన్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు .ఈ విషయమై తాము గత వారం రోజుల క్రిందట అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వచ్చిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కెవి ఎన్ ఎస్ అనిల్ కుమార్ కి 50 మంది గ్రామ వార్డు సచివాలయం హెల్త్ కార్యదర్శ ల తో కలిసి తమ అసోసియేషన్ విన్నతి పత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికీ నేటి వరకు వారికి ఏఎన్ఎం ప్రమోషన్లు ఇవ్వవ పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మరోసారి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అందువల్ల ఇప్పటికైనా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## జగన్మోహన్ రెడ్డి పేరు వింటే గుర్తొచ్చేది చెప్పాడంటే చేస్తాడంతే



శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)

చంద్రబాబు నాయుడు పేరు వింటే గుర్తొచ్చేది మోసం, దగా. అనంతపురం వైఎస్ఆర్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి

వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన "యువత పోరు" కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

ముందుగా జిల్లా పరిషత్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.

సాంబశివారెడ్డి

కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ మేనిఫెస్టోలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసింది. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా మరియు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని కాలయాపన చేస్తున్న చంద్రబాబు నాయుడు.

ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పరిపాలన పక్కన పెట్టి అరె-స్టులు చేస్తారు.. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలిపెట్టిన కూటమి ప్రభుత్వం.

కొత్తగా పిల్లలకు యూనిఫామ్ మారుస్తున్నారు. వాటి మీద పెట్టిన దృష్టి నాడు- నేడు పనులు మీద ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. మీరు పథకాల పేర్లు మార్చినంత మాత్రాన జగనన్న చేసిన మంచిని ప్రజల గుండెల్లో నుంచి తీసివేయలేరు.

జగనన్న గత ఐదు సంవత్సరాలలో ఫీజు రీయంబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుంది.

ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే. విద్యార్థులకు, నిరుద్యోగ, యువతీ య-ువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయ-స్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు

## అనంతలో ఘనంగా 15వ వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




అనంతపురం, మార్చి12 (అనంత ప్రభ)

వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించిన నాయకులు

పార్టీ శ్రేణులతో కలిసి కేట్ కట్ చేసిన అనంత వెంకటరామిరెడ్డి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంత వెంకటరామిరెడ్డి

15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసిన అనంత వెంకటరామిరెడ్డి

రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్‌సీపీ లక్ష్యమన్న అనంత

అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి : అనంత వెంకటరామిరెడ్డి

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కొబ్బరి చిప్పల వేలం హక్కును దక్కించుకున్న సాయి కృష్ణ



ఆత్మకూరు, మార్చి12 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం రోజు 12-03-2025 వ తేదీ ఉదయం 11-00 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో కనేకల్ గ్రూపు సమూహ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి బి. దేవదాసు గారి పర్యవేక్షణ లో దేవస్థానము ఆవరణలో కొబ్బరి చిప్పలు సేకరించు కొను హక్కు వేలము పాట నిర్వహించగా ఇందులో 6 మంది దరవత్తులు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనగా అందులో సాయి కృష్ణ , పోట్లమర్రి గ్రామస్తుడు రూ. 4,28,500-00 దక్కించుకున్నారు . (గతములో రూ. 405000, ప్రస్తుతం రూ. 4,28,500 ). గతములో కంటే రూ. 23,500 ఎక్కువ ఆదాయము వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్య సేవలు..... 24 గంటలు అందజేస్తాం... వైద్యాధికారి.. రోహి నాథ్



శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)

సింగనమల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వైద్యాధికారి రోహి నాథ్ తెలిపాడు. బుధవారం హాస్పిటల్ లో సిబ్బందితో సమావేశం నిర్వహించి.. వైద్య అధికారిగా నూతనంగా రావడంతో సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆసుపత్రికి వచ్చిన ప్రతిరోగిని మె-రుగైన చికిత్స చేస్తామని తెలిపారు... హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు వైద్యం అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో వైద్యులు రంగనాయకులు, చంద్రకళ, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

## సూపర్ 60 ఫలితాల విడుదల



ఉరవకొండ, మార్చి 12 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు,ఉప విద్యా శాఖాధికారి శ్రీనివాసరావు శ్రీ సత్యసాయి మండల విద్యాధికారి - 2 జయ చంద్ర చేతుల మీదుగా 2025 సూపర్ 60 ఫైనల్ ఫలితాలు విడుదల చేశారు (60 మంది అమ్మాయిలు,60 మంది అబ్బాయిలు).. ఉత్తీర్ణత సాధించారు. అభయ నిస్వార్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సూపర్ 60 విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలు వెలికి తీయడం తెలిసిందే. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందనలతో ముంచెత్తారు.

# "యువత పోరు"లో యువకులతో కదం తొక్కిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, మార్చి 12 (అనంత ప్రభ)
శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి.. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ముట్టడించారు. పుట్టపర్తిలోని గణేశ్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు కిలోమీటరు మేర జనాలు కిక్కిరిశారు. సుమారు 600 పైగా వాహనాల్లో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ అభిమానులతో పుట్టపర్తి నిండిపోయింది. ర్యాలీ సాగినది అర కిలోమీటరు దూరమే అయినా.. గంట పాటు సాగింది. కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించి ర్యాలీని అడ్డుకున్నారు. ప్రముఖులు మాత్రమే వెళ్లాలని సూచించడంతో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు సత్యసాయి జిల్లా మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్తలతో కలిసి జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అంతేకాకుండా యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా కూటమి సర్కారు నెరవేర్చలేదని చెప్పారు. ఇంటికో ఉద్యోగం పథకాన్ని విస్మరించారు.. నిరుద్యోగ భృతి అటకెక్కించారని విమర్శించారు. అంతేకాకుండా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని సర్కారు ఆలోచించడం సరికాదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమ



పథకాలను విస్మరించింది. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ఇంటికో ఉద్యోగం ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదు. అయితే ఇప్పటికే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి నారా లోకేశ్ అబద్దపు మాటలు మాట్లాడటం హాస్యాస్పదం. పథకాలు అమలు చేయకుండా.. అబద్ధాలు చెబుతూ పబ్బం గడిపితే ప్రజలే తిరగబడుతారు. బెల్టు షాపుల ద్వారా టీడీపీ కార్యకర్తలు దొడ్డిదారిన ఉపాధి పొందేందుకు ప్రోత్సహిస్తుండటం బాధాకరం.అంతేకాకుండా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని.. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం కోసం రూ.వేల కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీచరణ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, సమన్వయకర్త టీఎన్ దీపిక, బీఎస్ మక్బుల్, ఈరలక్కప్ప, విద్యార్థులు, విద్యార్థులు తల్లితండ్రులు, నిర్యోధ్యోగి యువత,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ కబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి

శింగనమల, మార్చి 12 (అనంత ప్రభ)
వైసీపీ ప్రభుత్వ హయాంలో రెవిన్యూ కి సంబంధించిన భూములలో భూ కబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ భూముల విషయంలో జరిగిన సంఘటనలు అంత ఇంత కాదు. భూ యజమాని కి తెలియకుండా భూ మార్పులు జరిగాయి. ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు సంబంధించిన రైతుల, సాధారణ భూముల విషయంలో భయపెట్టి, బలవంతంగా భూములు లాక్కుని, అటవికముగా ప్రవర్తించారు.

అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయి.

గత వైసీపీ ప్రభుత్వం ఏకపక్షంగా రీ సర్వే చేసి, భూముల విస్తీర్ణం తగ్గించి, హద్దులు మార్చేశారు. భూహక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయి. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ లు జరగక, మ్యుటేషను లు నిలిచి పోయి, రైతులు అల్లాడి పోయారు. భూముల సమస్యల పై స్పందించాల్సిన రాష్ట్ర స్థాయి అధికారి పత్తాలేరంటే వైసీపీ ప్రభుత్వ హయం నిర్వాకం ఏమిటో అర్థమవుతుంది.
వైసీపీ ప్రభుత్వములో చేపట్టిన రీ-సర్వేలోని లోపాలు ను పరిష్కరించి, రైతులకు సమస్యలు లేకుండా చేయుటకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తే, కేవలం 15 రోజుల వ్యవధిలోనే 1.69 లక్షల అర్జీలు వచ్చాయంటే గత ప్రభుత్వ రీ సర్వే జరిగిన తీరు గురించి తేటతెల్లమైందని తెలిపారు.



ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో మైనార్టీ కుటుంబం ఆత్మహత్య కు పాల్పడిన ఘటన వైసీపీ దౌర్జన్యాలు గురించి రాష్ట్ర, దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం విదితమే.

ముఖ్యంగా ఎస్సి నియోజకవర్గ మైన శింగనమల లో కూడా అనేకమంది భూములు దౌర్జన్యంగా లాక్కున్నారు. రైతులకు తెలియకుండా భూముల పాస్ పుస్తకాలు ను కొంతమంది అక్రమ అధికారులతో పొందినారు. ప్రతిరోజూ రెవెన్యూ భూముల కు సంబంధించిన 2019-2024 మధ్య కాలంలో జరిగిన అక్రమాలపై అర్జీలను ప్రజలు ఇవ్వడం నిత్యం జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దౌర్జన్యం, భూ కబ్జా, అక్రమాలు చేసి, భూములు లాక్కున్న వారి పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు







# డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

డయాబెటిస్ ఉంటే...
మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా డయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %సూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

# వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్‌చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ


దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి
అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు
తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



# తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షంచడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..
ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..
పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 - 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..
దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..
బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 - 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..
కలబందలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్‌ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది. అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోందీ ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముున్ముందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com